నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 24 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

కల్తీ పాల కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కల్తీ పాల కేంద్రాలను వెంటనే ఉన్నతాధికారులు తనిఖీ చేసి సంబంధిత యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పశువులకు హెూటల్ నుంచి వచ్చిన రబ్బీస్‌తో పాటు.. పాలు ఎక్కువగా రావాలని ఆయిల్ కెమికల్స్, పౌడర్ తదితర వాటిని వాడుతూ పాలను కల్తీ చేస్తున్నారని ఆరోపించారు. పాలల్లో యూరియా, తదితర కెమికల్స్ కూడా వాడుతున్నారన్నారు. కాబట్టి వెంటనే సంబంధిత శాఖ అధికారులు గుమ్మడిదల మండల కేంద్రంలో ఉన్న హెరిటేజ్ ఫుడ్స్, మరొక ప్రైవేట్ పాల కేంద్రాలను వెంటనే తనిఖీలు చేసి సంబంధిత పాల వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జోగిపేటలో ఓటరు అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట పురపాలక సంఘంలో భారత ఎన్నికల సంఘం.. సాధారణ ఎన్నికలు లోక్‌సభ 2024లో భాగంగా మంగళవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు మరియు యువతకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోగిపేట ఆర్డీవో పాండు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, 18 ఏండ్లు ఉన్న యువతీ యువకులు ఓటరుగా నమోదు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్ కుమార్, ఎంపీడీవో ఉదయ్ భాస్కర్, సీడీపీఓ ప్రియాంక, మునిసిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి, ఐకేపీ ఏపీఎం మాణిక్యం, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



ఉమ్రా యాత్రకు వెళ్తున్న నాయకుడికి మంత్రి సన్మానం

నవతెలంగాణ-మునిపల్లి

గత అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ విజయం సాధిస్తే.. ఉమ్రా యాత్రకు వస్తానని మునిపల్లి మండలం పెద్దచెల్మెడ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ లీడర్ బాబి మొకు ్కకున్నాడు. అయితే రాజనర్సింహ విజయం సాధించడంతోపాటు మంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టడంతో.. బాబి తన కుటుంబ సభ్యులతో కలిసి ఉమ్రా యాత్రకు మంగళవారం బయల్దేరాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ పెద్దచెల్మెడ గ్రామానికి వచ్చి బాబిని, ఆయన కుటుంబ సభ్యులను సన్మానించి అభినందించారు. తన మేలును కోరే కాంగ్రెస్ నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం యాత్ర సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పులిమామిడి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ రాయికోడ్, మునిపల్లి మండలాల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, సతీష్ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ పద్మ దుర్గయ్య, ఎంపీటీసీలు పాండు, రాధాబాయి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, నాయకులు నరేందర్ గౌడ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



లక్షా రెండు వేల నగదు పట్టివేత

నవతెలంగాణ-న్యాల్‌కల్

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కర్నాటక-హుస్సెలి చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో లక్షా రెండు వేల నగదును పట్టుకున్నట్టు హద్నూర్ ఎస్‌ఐ రాము నాయుడు తెలిపారు. బీదర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారును తనిఖీ చేయగా నగదు పట్టుబడిందన్నారు. ఆ నగదును సీజ్ చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దన్నారు.



సైనిక్ స్కూల్‌కు ఎంపికైన సెయింట్ ఆంథోనీస్ విద్యార్థి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థి 245 మార్కులు సాధించాడు. ఈ సంవత్సరం 2024 జనవరి 28న నిర్వ హించిన ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 5 వ తరగతి చదువుతన్న పి.యశ్వంత్ 300 మార్కులకు గాను 245 సాధించి సైనిక్ స్కూల్ పురూలియా వెస్ట్ బెంగాల్‌లో సీటు సంపాదించి 6వ తరగతికి ఎంపికయ్యాడు. సెయింట్ ఆంథోనీస్ పాఠశాలను ఆలిండియా స్థాయిలో నిలిపాడు. ఈ విజయానికి కారణ మైన పాఠశాల యాజమాన్యానికి విద్యార్థి నాన్న అభినందనలు తెలిపారు. విద్యార్థి యశ్వంత్‌ను సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఈ.సోలోమోన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఈ.జయ బాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా వీరభద్రేశ్వర స్వామి జాతర

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మరియంపూర్ గ్రామంలో మంగళవారం రెండోరోజు వీరభద్రేశ్వర జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో జాతర వైభవంగా జరుగుతున్నది. సమీప గ్రామాలతో పాటు బీదర్ పట్టణాం నుంచి పెద్దఎత్తున భక్తులు జాతరకు తరలివచ్చారు. సాయిబాబా ఫర్టిలైజర్ ప్రొపెటర్ చాల్కి అశోక్ యాదవ్ ఆలయం వద్ద భక్తులకు అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో వీధుల గుండా పల్లకి ఉత్సవం, రథోత్సవం ఆలయం గర్భగుడి వరకు కొనసాగింది. నేడు(బుధవారం) ఆలయం వద్ద కుస్తీ పోటీలు జరుగనున్నాయి. కుస్తీ పోటీలో విజేతకు వెండి కడియం అందజేయనున్నారు. జాతరలో భాగంగా బీజేపీ నాయకులు వీరభద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ జాతరలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బసరాజ్ పాటిల్, బీజేపీ నాయకులు ఉమాకాంత్ పాటిల్, ఎంపీటీసీ దేశెట్టి పాటిల్, పాండురంగారావు పాటిల్, న్యాయవాది పాండురంగారెడ్డి, విజేందర్ రెడ్డి, శివాజీ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జిన్నారం

ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలంలోని నల్తూరులో జరిగింది. జిన్నారం ఎస్‌ఐ విజయరావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నక్కిర్తి ఈశ్వరయ్య (55) ఈనెల 21న ఉదయం ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, తెలిసినా వాళ్ల దగ్గర వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో అతని కుమారుడు బ్రహ్మం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదృశ్యమైన ఈశ్వరయ్య గోధుమ రంగు ఫుల్ షర్ట్, సిమెంట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని.. చామనచాయా రంగు కల్గి, 51/2 అంగుళాల ఎత్తు ఉంటాడని ఆచూకీ తెలిస్తే సమాచారం అందించాలని ఎస్‌ఐ తెలిపారు.

పస్తుల్లో.. పంచాయతీ కార్మికులు



- 8 నెలలుగా జీతాల్లేవు
- రాత్రింబవళ్లు చాకిరీ చేయిస్తున్న వైనం
- కార్మికుల్ని పట్టించుకోని గత, ప్రస్తుత ప్రభుత్వం
- ప్రభుత్వోద్యోగులకు 1న జీతాలు.. కార్మికులకు పస్తులు
- ఇచ్చే అరకొర జీతం నెలనెలా ఇయ్యకపోతే బతికేదెట్ల
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 5 వేల మంది జీపీ కార్మికులు
- వెట్టి చేయిస్తూ జీతాలివ్వని ప్రభుత్వం : నర్సమ్మ, సీఐటీయూ జిల్లా కోశాధికారి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1516 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిల్లో ఐదు వేల మంది పంచాయతీ కార్మికులున్నారు. రికార్డుల్లో నమోదైన వాళ్లతో పాటు స్థానిక అవసరాల రిత్యా ఒప్పందంపై పనిచేస్తున్న కార్మికులు కూడా ఉన్నారు. ప్రభుత్వం గుర్తించిన కార్మికులకు నెలకు రూ.850 వేతనమిస్తారు. మెదక్ జిల్లాలో 469 పంచాయతీల్లో మంది, సంగారెడ్డి జిల్లాలో 647 సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాల్లో అనేక గ్రామ పంచాయతీలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్వచ్ఛ అవార్డులు పొందారు. ఆవార్డుల రావడానికి పంచాయతీ కార్మికుల శ్రమ ఫలితం తప్ప మరోటి కాదు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ మూడు జిల్లాల్లోనూ మెజర్, మైనర్ గ్రామ పంచా యతీలున్నాయి. చాలా గ్రామ పంచాయతీల్లో అవస రాలను బట్టి కార్మికుల్లేకపోవడం, వీఆర్ఎలు లేకపోవడంతో వాళ్లు చేసే పనులు చేయడం, ప్రభుత్వ స్కూల్స్‌లోనూ జీపీ కార్మికు లే పనిచేయాల్సి రావడంతో తీవ్రమైన పనిభారాన్ని మోస్తున్నారు.

> పంచాయతీ కార్మికుల్ని పస్తులంచి వెట్టి చాకిరి చేయిస్తున్నారు. నెల నెల జీతమొస్తేనే పూట గడిచేది కష్టం. మరి 8 నెల్లుగా జీతాలియ్యకపోతే పేద కార్మికులు బతికేదెట్ల..? ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన్నే జీతాలేస్తున్న ప్రభుత్వం పంచాయతీల్లో రాత్రింబవళ్లు పనిచేస్తున్న కార్మికులకు ఎందుకు జీతాలివ్వడంలేదు..? గత ప్రభుత్వమే కాదు ప్రస్తుత సర్కార్ కూడా జీపీ కార్మికుల్ని పట్టించుకోవట్లేదు. వీఆర్ఎలకు పదోన్నతి ఇచ్చాక వాళ్లు చేయాల్సిన పనుల్ని సైతం జీపీ కార్మికులతోనే చేయిస్తున్నారు. పని భారం మోపడం తప్ప జీతా లివ్వడంలో మాత్రం శ్రద్ధ చూపట్లేదు. అరకొరగా ఇచ్చే జీతాన్ని కూడా నెల నెల ఇవ్వకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు పస్తులుండాల్సి వస్తుంది.

6-9 నెల్లుగా జీతాలివ్వని ప్రభుత్వం..

ఉమ్మడి మెదక్ జిల్లాలో 6-8 నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలియ్యట్లేదు. మెదక్ జిల్లాలో 8 నెళ్ళగా జీతాలు రావట్లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పంచాయతీల్లో 6 నెల్లుగా జీతాలివ్వలేదంటున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోనూ 6 నెలలకు పైగానే జీతాలివ్వని పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన్నే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలేస్తుంది. జీపీ కార్మికులకు మాత్రం జీతాలివ్వట్లేదు. ఆయా గ్రామ పంచాయతీల పాలక వర్గాల దయాదక్షన్యాల ఆధారంగా కర్మికులకు జీతాలిస్తున్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నందున కార్మికుల జీతాల గురించి పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది.

గ్రామ పంచాయతీల్లో ప్రతి పనినీ కార్మికులే చేయాల్సి వస్తుంది. గ్రామ వెట్టి చేయిస్తున్న ప్రభుత్వం పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. మురుగు కాల్వలు, రోడ్లు, వీధుల్ని శుభ్రం చేయాలి. చెత్త చెదారాన్ని ఎత్తిపోయాలి. చెట్ల పొదలు తొలగించాలి. రోడ్ల గుంతలు పడి మురికి నీళ్లు నిల్వ ఉంటే మట్టిపోయాలి. మురికి కాల్వలు, నీటి గుంతల్లో దోమలు, ఈగలు వాలకుండా బ్లీచింగ్ చల్లాలి. గ్రామానికి అవసరమైన నీటిని సరఫరా చేయాలి. రాత్రివేళల్లో బోర్లు నడిపి ఓహెచ్ఆర్ ట్యాంకులు నింపి ఊరంతటికీ సరఫరా అయ్యేలా చూడాలి. పెళ్లిళ్లు, శుభ, అశుభ కార్యాలకు నీటిని అందించడమే కాకుండా ఆ చెత్తనంతా కార్మికులే ఎతిపోయాలి. వీధిలైట్లు వేయడం, నీటి పన్ను, ఇంటిపన్నులు వసూలు చేయడం, ట్రాక్టర్ నడపడం, కుక్కలు ఇతర జీవాల శవాల్ని తీసుకెళ్లి పూడ్చడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. హరితహారంలో నాటిన మొక్కల్ని సంరక్షించాలి. ఉపాధి పనుల్ని గుర్తించి పనులు చేయించాలి. జనన, మరణ ధృవీకరణలు, రెవెన్యూ ఇతర శాఖల పనుల్ని కూడా వీళ్లే చేయాలి. పోలియో, ఓటరు జాబితాల తయారీ, ఓట్ల స్లిప్‌ల పంపిణీ, స్కూల్స్ శుభ్రం చేయడం చేయాలి. వీఆర్ఎలు గ్రామంలో వివిద సర్టిఫికెట్ల జారీకి ధృవీకరించడం, భూముల క్రయవిక్రయాల్లో ధృవీకరించడం చెర్వులు, కాల్వలు పనులు చూసేవాళ్లు. ప్రస్తుతం వాళ్లంతా పదోన్నతులపై పోవడంతో ఆ పనుల్ని కూడ జీపీ కార్మికులతోనే చేయిస్తున్నారు.

పంచాయతీ కార్మికుల పట్ల సర్కార్ వివక్ష

ఉద్యోగులకు నెలలో ఒకటో తేదీన్నే జీతాలిస్తున్న సర్కార్ జీపీ కార్మికులకు మాత్రం నెలల తరబడి ఇవకుండా వివక్ష చూపుతుంది. పంచాయతీల్లో ప్రతి పనినీ కార్మికులే చేయాలి. రాత్రింబవళ్లూ అందుబాటులో ఉండి పనిచేయాలి. పండుగలు, కార్యాలకు కూడా వాళ్లే పనులు చేయాల్సి వస్తుంది. పని భారం పెరుగుతుంది తప్ప జీతాలు పెంచ ట్లేదు. కనీసం ఇచ్చే కొంతనైనా నెల నెలా ఇవ్వడం లేదు. పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి. నెల నెల చెల్లించాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమన్ని తీవ్రతరం చేయాల్సి వస్తది.

- నర్సమ్మ, సీఐటీయూ జిల్లా కోశాధికారి, మెదక్

సైనికులై.. కాంగ్రెస్ విజయానికి బాటలు చేయాలి

- మెదక్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సురభి
- హాజరైన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- అసెంబ్లీ నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

యువ నేతలంతా సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయాలని యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సురభి పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే యూత్ కాంగ్రెస్ పనిచేసిందో ఈ పార్లమెంట్ ఎన్నికలలో మరింతగా శ్రమించి అభ్యర్థుల గెలుపులో భాగస్వాములు కావాలన్నారు. చిట్కుల్‌లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మెదక్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సురభి ఎంపీ అభ్యర్థి నీలం మధు, సంగారెడ్డి తూర్పు జయరెడ్డి, దుబ్బాక ఆకాంక్ష, పటాన్‌చెరు నరేష్ యాదవ్, నర్సాపూర్, గజ్వేల్, మెదక్, సిద్దిపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురభి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఎన్ఎ స్యుఐతో పాటు యూత్ కాంగ్రెస్‌లో నూతన ఉత్సా హం నెలకొందన్నారు. ఇదే ఉత్సాహంతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలన్నారు. తెలంగాణలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలల్లోనే ఐదు క్యారెంటీలను అమలు చేసి ందని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ అమలు చేయబోతు న్న ఐదు యువ గ్యారెంటీలను ప్రతి ఇంటి గడప గడపకు తీసుకెళ్లేలా చూసి, ప్రజలకు వాటిని వివరించాలని సూచిం చారు. యువనేతలంతా శ్రమిస్తే నీలం మధు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



ఎంపీగా గెలిపిస్తే.. యువతకు ఉపాధి కల్పిస్తా :ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపిస్తే స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చారు. ఇందుకోసం తాను రాష్ట్రీయ, దేశీయ కంపెనీలతో మాట్లాడి ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని తెలిపారు. అలాగే పార్లమె ంటు పరిధిలోని గ్రామాలలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేసి, తద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్బన్ రూరల్ ప్రాంతాల్లోని రైతులకు న్యాయం జరిగేలా కన్జర్వే షన్ జోన్ నుండి ఆర్ వన్ జోన్‌కి మార్చేందుకు కృషి చేస్తాన న్నారు. ఇందుకోసం దీనిపై ప్రత్యేకంగా సీఎం దృష్టికి తీసుకెళ్లి, దాని అమలుకు చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యం గా యూతు కొత్త ఓటర్లను ఈ ఎన్నికలలో చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ గ్రామానికి కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను యూత్ కాంగ్రెస్ తీసుకెళ్లేనా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని మండలాల యూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు కాంగ్రెస్ బీఫామ్ అందజేత



టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హరగోపాల్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌ను నీలం మధు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ పరిధిలో గ్రౌండ్ అంతా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. మహనేత, మాజీ ప్రధాని కీర్తిశేషులు ఇందిరా గాంధీ ప్రతినిధి వహించిన మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకమన్నారు. మెదక్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలనే కసితో క్యాడర్ అంతా పని చేస్తున్నదన్నారు. ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తు న్నారని ఇదే ఊపులో మెదక్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగం వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. పేదింటి బిడ్డనైన తనను నమ్మి బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశమిచ్చిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

పెట్టుబడుదారుల కోసమే పనిచేస్తున్న మోడీ సర్కార్

- మత రాజకీయాలకు కేరాఫ్ బీజేపీ ప్రభుత్వం
- బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు
- సీఐటీయూ సెమినార్‌లో రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పెట్టుబడిదారుల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తున్నదని, రాజ్యాంగ విలువలు మరచి పాలన సాగిస్తున్న బీజేపీని ఇంటికి సాగనంపాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి అధ్యక్షతన సీఐటీయూ ఆధ్వర్యంలో 'పార్లమెంట్ ఎన్నికలు, కార్మిక వర్గ పాత్ర అనే అంశం' పై మంగళవారం జరిగిన సెమినార్‌లో చుక్క రాములు పాల్గొని మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసమే పని చేస్తున్నదని ఆరోపించారు. కార్మిక చట్టాలను సవరించిన బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు అన్నారు. పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు వరగాపెట్టిందేమి లేదని, పైగా పరిస్థితులను మరింత దిగజార్చిందని రాములు ధ్వజమెత్తారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేక తను దారి మళ్లించడానికి అయోధ్యలో రామమం దిరం పేరుతో మత రాజకీ యాలు చేస్తోందన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని సైతం కార్పోరేట్‌లకు కట్టబెట్టేలా కుట్రలు చేసిందని ఘాటుగా విమర్శించారు. రైతులపై కాల్పులు జరిపించిన హీన చరిత్రను ప్రధాని మోడీ మూటగట్టుకున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే రాజ్యాంగ విలువలను మంటగలుపుతున్న బిజెపి ఈ సారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్నే మార్చాలని చూస్తోందని, వారి ఆగడాలను నిలువరించాలంటే ఎన్‌డిఎ కూటమిని ఓడించి, ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాట సందర్భంలో రైతులకు మోడీ హామీలిచ్చినా వాటిని అమలు చేయలేదని, ఉపాధి హామీకి నిధులు తగించి ఆ చట్టాన్నే నిర్వీర్యం చేస్తున్నారని, కూలీలకు 100 రోజుల పని కలగా మారిందని విమర్శించారు. కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్పు చేసి కార్మికుల హక్కులను హరించారని, జీఎస్టీలో రాష్ట్రాల పన్నుల వాటాను తగ్గించారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తూ రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తు న్నారని విమర్శించారు. ఇన్ని దారుణాలకు పాల్పడుతున్న బీజేపీని ఇంటికి సగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, ఇల్లు ఇళ్ల స్థలాల కోసం పేదలు గుడిసెలు వేసుకుని ఉంటే కూల్చేస్తున్నారన్నారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.





కార్మికులను పట్టించుకోని బీజేపీని ఓడించాలి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

కార్మికులను పట్టించుకోని బీజేపీని ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కార్మికులను ఏమాత్రం పట్టించుకోలేదని.. అనేక పరిశ్రమలు మూతపడి వేలాది ఉద్యోగాలు పోయి రోడ్డున పడ్డారన్నారు. దేశ సంపాదన మొత్తం పెట్టుబడుదారులకు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి మల్లేష్, కోశాధికారి కే.రాజయ్య, నాయకులు వాజిద్ అలీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు, వీఎస్ రాజు, అనంత రావు,పద్మారావు, సంతోష్, తిరుపతి, లఖాన్, గంగాధర్, వెంకట్ రామ్‌రెడ్డి, విష్ణు, రమణారెడ్డి, మూర్తి, బివిఆర్‌కె రాజు తదితరులు పాల్గొన్నారు.



హై టెన్షన్ వైర్లతో రైతులకు ఇబ్బందులు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని నల్లవల్లి గ్రామంలో విద్యుత్ హైటెన్షన్ లైన్ కారణంగా విలువైన భూములు కోల్పోవడమే కాకుండా స్తంభాల నిర్మాణంలో నాణ్యత లోపించదని రైతు సదుపల్లి కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. హై టెన్షన్ టవర్ పైకి కోతులు ఎక్కి ఊపడంతో పైనుంచి ఇనుప పట్టీలు పడడంతో చుట్టుపక్కల వ్యవసాయం చేసుకునే రైతులకు ప్రాణాపాయం ఉందన్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించుకున్నప్పటికి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై హై టెన్షన్ విద్యుత్ ఏడిఈ నీల కుమారి వివరణ కోరగా.. కోతులు, వన్యప్రాణులు పైకి ఎక్కకుండా చర్యలు చేపడతామని రైతులకు చెప్పినప్పటికీ వినలేదన్నారు. అందుకే మండల పోలీస్ శాఖ సహకారంతో హై టెన్షన్ మరమ్మత్తులు నిర్వహి స్తున్నావన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సాదుపల్లి రాజుగౌడ్, శ్రీశైలం, మదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లు విక్రయాలపై అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని మంబాపూర్ గ్రామంలో అల్ఫోజెమ్‌తో పాటు వివిధ కల్తీ మత్తు పదార్థాలు కలిపి కల్తీ కల్లు తయారు చేసి విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు తెలియజేసినా.. నిమ్మకు నీరెత్తినట్టు వ్యహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందరో యువకులు సైతం ఉదయం 6 గంటల నుండే ప్రారంభమైతున్న కల్తీ కల్లు సేవించి.. అక్కడే ఉన్న చెట్ల కిందనే పడుకుంటున్నారన్నారు. కొద్ది రోజుల క్రితం పక్కనే ఉన్న పంట పొలాల్లో ఆ భూ యజమాని.. పంట పొలంలో కల్లు తాగొద్దని చెప్పినందుకు అతనిపై దాడి కూడా చేశారన్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవట్లేదని స్థానికులు మండిపడుతున్నారు. వెంటనే జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని.. కల్తీ కల్లువిక్రయిస్తున్న దుకాణానికి టీఎఫ్ టీ లైసెన్సును రద్దు చేయాలని కోరారు.



పరిశోధన కోసం అమెరికాకు గీతం ప్రొఫెసర్ డా.కటారి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అమెరికా (న్యూయార్క్)లోని సిజైన్ ఫార్మాస్యూటికల్స్ ఇంక్‌లో ఓ నెలన్నర రోజుల పాటు పరిశోధనలు చేపట్టేందుకు గాను హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ నరేష్ కుమార్ కటారి వెళ్లారు. ఈనెల 15 నుంచి మే 30వ తేదీ వరకు.. 46 రోజుల పాటు ఆయన న్యూయార్క్ పరిశోధనలు చేపట్టను న్నట్టు స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రాజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొ న్నారు. గీతం, సిజైన్ ఫార్మాస్యూటికల్స్ మధ్య విద్యా- పరిశ్రమ సహకారాన్ని అభివృద్ధి చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. తన సందర్శన సమయంలో డాక్టర్ కటారి 1- ఆప్టిమల్ మిక్చర్ డిజైన్ ఎల్సే అండ్ ఎంఎస్ని ఉపయోగించి ట్రేస్-లెవల్ మ్యూటాజెన్స్, ఎన్డీఎస్ఆర్‌ఎతో కూడిన కోహెూర్ట్ యొక్క సంశ్లేషణ, పరిమాణాన్ని అమలు చేయడంపై దృష్టిసారిస్తారన్నారు. అంతేగాక, ఎల్సీ/ ఎలిసీ- ఎంఎస్ పద్ధతులు, ఓటీడీ ప్రోటోకాల్ ను ఉపయోగించి, పూర్తయిన మోతాదు రూపాల్లో క్షీణత మలినాలను, ప్రక్రియ సంబంధిత మలినాలను, విషపూరిత మలినాలను, జెనోటాక్సిక్ మలినాలను గుర్తించడానికి క్షీణత మెకానిజం మార్గాన్ని గుర్తించడం, అన్వేషించడం చేస్తారని వివరిం చారు. పరిశోధనల కోసం డాక్టర్ కటారి అమెరికాకు మరో మారు వెళ్లడంపై గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
బుధవారం | 24 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

రేణుక భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే నివాళ్లు



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన రేణుక సోమవారం సాయంత్రం పిడుగుపాటుతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం మృతురాలి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. మృతురాలి భర్త మల్లేష్‌ను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్, ఎంపీటీసీ అంజయ్య సాగర్, నాయకులు కృష్ణ గౌడ్,అంజిరెడ్డి, మహేందర్ రెడ్డి, విట్టల్ రెడ్డి,పండరి, పోచయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో గాలి అనిల్ కుమార్ ప్రచారం



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్-జోగిపేట పట్టణంలో జహీరాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి, దుకాణాల వద్దకు వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, వాటిని గుర్తుచేసుకొని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జెడ్పీటీసీ రమేష్, ఎంపీపీ జోగు బాలయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పి. జైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు పి. నారాయణ, డిబి నాగభూషణం, ఎం. మల్లికార్జున్, మాజీ ఎంపీపీ రామా గౌడ్, నాయకులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్‌లో ఐదో తరగతి ప్రవేశాలకు రేపు లక్కీడ్రా

నవతెలంగాణ-జహీరాబాద్

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశా లలో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఇదివరకే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నాన్ మైనార్టీ విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా రేపు (గురువారం) ఎంపిక చేయనున్నట్టు ఆ పాఠశాల ప్రిన్సిపల్ రేచల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. గతంలో ఆన్‌లైన్ ద్వారా ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖా స్తు చేసుకున్న నాన్ మైనారిటీ విద్యా ర్థిణులకు వారి మెరిట్ ఆధారంగా లక్కీ డ్రా ద్వారా ఎంపిక ఉంటుంద న్నారు. రేపు ఉదయం 11.30 గంట లకు బూచినల్లి గ్రామ పరిధిలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో డ్రా ప్రారంభం అవుతుందన్నారు. కాబట్టి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నవారే హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



షెట్కార్ నామినేషన్ ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమాన్ని దిమ్మతిరి గేలాగా ఉండాలని.. ఆ విధంగా జన సమీకరణ చేయాలన్నారు. 24న భారీ ర్యాలీ ఉంటుందని నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



మాసన్‌పల్లి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ-కల్హేర్

అధికారులు త్వరితగతిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఏడీఏ నరసింహారావు అన్నారు. కల్హేర్ మండలంలోని మాసాన్‌పల్లి గ్రామ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భయంకరమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నందున రైతుల పాలిథిన్ కవర్స్ దగ్గర ఉంచుకొని ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవాలన్నారు. వరి కోతలు పూర్తయిన రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని.. లారీల సమస్య గాని గన్నీ సంచుల సమస్య గాని లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, హిందీ ఉపాధ్యాయులు డి.శివకుమార్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని కోహీర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దిగ్వాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఆయన్ను పూలమాలలు, శాలువాతో సత్కరించి.. మెమోంటోను అందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అధ్యక్షులు తులసీ రామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సయ్య డి శ్రీనివాస్, ఎన్.వరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్జున్ చవ్హాణ్, రాష్ట్ర నాయకులు ఆనంద్,భాగయ్య,న్యాల్కల్ అధ్యక్షులు స్వామి దాస్, కోహీర్ ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి,మొగుడంపల్లి అధ్యక్షులు చంద్రు రాథోడ్, నాయకులు రమేశ్ పవార్,హన్మంత్ పవార్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో శివాజీ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కరణ్ మహారాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్‌లు ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, నగేష్ శెట్కార్‌లను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోహన్ రెడ్డి, యువత శ్రీకాంత్, ఆకాష్ చంద్రశేఖర్, బాబురావు, నారాయణ, జైపాల్ హిందూ బంధువులు, శివాజీ సేన తిమ్మాపూర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల నాయకులు



నవతెలంగాణ-కొండాపూర్

ఉమ్మడి మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు నివాసంలో జయా రెడ్డి(కూచి) అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండాపూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీల మధుని గెలిపించడానికి యువత ప్రథమ దశలో ఉంటుందన్నారు. బీజేపీప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే విధంగా పనిచేస్తామని, ఇంటింట ప్రచారం చేయాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, గోపాల్, చంద్రం, అశోక్, రమేష్, అభి, సుధీర్, ప్రదీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు













నవతెలంగాణ-పటాన్‌చెరు

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పారిశ్రామికవాడలో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పటాన్‌చెరు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ ఉత్సవాలను సంబురంగా జరిపారు. పట్టణంలోని శాంతినగర్, చైతన్య నగర్, రాం మందిర్ రోడ్డు, గౌతం నగర్ తదితర కాలనీలతో పాటు మండల పరిధిలోని రుద్రారం గ్రామాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. భగవాన్ ఆంజనేయుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు పాండు, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ మండలంలోని కొండాపూర్‌తాండాలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో మఠ గురువులు సంగ్రామం మహరాజ్, దేవదాస్ మహరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి, అనుపమ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నగేష్ షెట్కార్, అడ్వొకేట్ భోజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, ఎంపీటీసీ అశోక్ పాటిల్, ముదిరాజ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హిందూ పరిరక్షణ సమితి నేతృత్వంలో యువకులు, పలువురు నేతలు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల హిందూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆనంద్, శ్రీనివాస్ యాదవ్, బ్రమేందర్, రవి, రాజేందర్‌రెడ్డి, నరేందర్, ప్రతాప్‌రెడ్డి, రాఘవేందర్, రాజిరెడ్డి, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పుల్కల్ : పుల్కల్ మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ గ్రామాన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ ఉమ్మడి మండల ప్రజలు పాల్గొన్నారు

న్యాల్‌కల్ : హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఉదయమే హనుమాన్ ఆలయంలో భక్తిశ్రద్ధలతోప్రత్యేక పూజలు చేశారు. న్యామతాబాద్ గ్రామంలో హనుమాన్ మందిర్ ఆలయంలో టీఎస్ ఎస్సీసీడీసీ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజారి సిద్దయ్య స్వామి, నాయకులు అప్పారావు పాటిల్, జనార్దన్‌రెడ్డి తదితరులున్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో హనుమాన్ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నాయకులు, యువకులు హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు, హనుమాన్ ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి దేవతల గుట్ట రామాలయం వరకు భారీ ఎత్తున కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పెద్దలు భాస్కర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, యాది రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఆనంద్ రెడ్డి, అనంత్ రెడ్డి, రాజ్‌శేఖర్ రెడ్డి , తిరుపతి రెడ్డి, కిరణ్‌రెడ్డి, మల్లారెడ్డి, లోకేష్ రెడ్డి, పాండురంగా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉదయ్, శ్రీకాంత్ యాదవ్, పద్మ, స్థానిక నాయకులు, యువకులు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఇంద్రనగర్, దేవునిపల్లి, మహదేవ్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం వేరువేరుగా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా కష్టపడి పనిచేసి జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ సెట్కార్.. ఈ గ్రామానికి అన్ని విధాల నష్టం చేశారన్నారు. గుడి, భూమిని కూడా తన భూమి అంటూ చాలా రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడని ఆరోపించాడు.ఆ గ్రామానికి ఏం కావాలన్నా తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే చేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన.. వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధి జరగాలంటే కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని.. కాబట్టి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, గ్రామ మాజీ సర్పంచ్ రాములు నాయక్, ఎంపీటీసీ అంజయ్య సాగర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సంగయ్య, నాయకులు విట్టల్, ప్రకాష్, అంజయ్య, తుకారం, దత్తు, రాములు నాయక్, సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకునేలా చూడాలి



నవతెలంగాణ-కొండాపూర్

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సంబంధిత సిబ్బందికి ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి సూచించారు. మండల కేంద్రంలోని ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ, ఏపీఓలతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రతి గ్రామపంచా యతీలో 150 మంది మహాత్మా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనిని సద్వినియోగం తీసుకునేలా చూడాలన్నారు. కొలతల ప్రకారం పని చేయించాలన్నారు. ప్రతీ కూలికి రూ.300 వచ్చే విధంగా, కొలతల ప్రకారం పని చేయించాలన్నారు.ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున పని స్థలంలో తగు జాగ్రత్తలతో పని చేయించాలన్నారు. పని స్థలంలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్, తాగునీరు, అందుబాటులో ఉంచాలన్నారు. నర్సరీలు ఎండిపోకుండా ప్రతీ రోజూ నీటిని అందిస్తూ రక్షణ చూడాలన్నారు. పారిశుధ్యం ప్రతిరోజూ నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో నీటి సమస్య లేకుండా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎస్ఎంఎంఎస్ వందశాతం అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు



నవతెలంగాణ-సంగారెడ్డి

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు సంగారెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ నాగభూషణం తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మంజీర నగర్ మెయిన్ రోడ్ లోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎండలు విపరీతంగా కొడుతుండడంతో.. వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించడం అభినందనీయమన్నారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. చల్లివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, పట్టణ ప్రధాన కార్యదర్శి చేర్యాల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడు లక్ష్మయ్య, మురహరి, కోశాధికారి సత్తయ్య, విష్ణు, వీరేశం, యాదగిరి, వీరన్న సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ఆధ్వర్యంలోఉద్యోగ ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగంతో పాటు ఉచిత డిగ్రీ కోర్స్ కోసం ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ప్రయివేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఎస్‌వి జూనియర్ కాలేజీలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూకి 58 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఎస్ఎన్ మేనేజర్ జి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇంటర్వ్యూలో 20 మంది విద్యార్థులు అర్హత సాధించారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు, ఎస్వీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ సెంటర్లలో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని మేళాసంఘం, పెద్దచెల్మెడ అంగన్‌వాడీ సెంటర్లలో మంగళవారం వారం గ్రాడ్యువల్ డే కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మి, రేణుక, లక్ష్మి, శాంతమ్మల ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దచెల్మెడలో ప్రైమరీ స్కూల్ టీచర్ కృష్ణ అంగన్వాడి సెంటర్‌కు హాజరై మాట్లాడుతూ.. మూడేండ్ల వరకు గల పిల్లలు అంగన్వాడీ సెంటర్లకు వస్తారని.. అంటే వారికి ప్రపంచాన్ని పరిచయం చేసేది అంగన్వాడీ సెంటర్లే అని అన్నారు. ఈ కేంద్రాల్లో విద్యతోపాటు క్రమశిక్షణ అలవర్చుకొని 5ఏండ్లు పూర్తి చేసుకొని ప్రాథమిక పాఠశాలకు వెళ్తారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వేరే పిల్లలను చేర్పించడమే యాన్యువల్ డేగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఘనంగా లంకా దహన కార్యక్రమం

అలరించిన భరతనాట్యం ప్రదర్శన

భరతనాట్య కళాకారుని రూ.11వేల విరాళం





నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలో శ్రీజోగినాథ రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి 01.30 గంటల వరకు లంకా దహనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాణా సంచాలు కాల్చుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నింగికె గిసిన తారాజువ్వలు అందరిని ఆకట్టుకున్నాయి. కోనసీమ జిల్లాకు చెందిన రాజాబాబు ఆధ్వర్యంలో సర్పాలు, పూలచెట్ల ఆకృతిలో ఏర్పాటు చేసిన బాణా సంచాలు ఆకట్టుకున్నా యి.రావణాసురుడి ప్రతిమను బాంబులతో దహనం చేశారు.

సీఐ అనిల్ కుమార్ నేతృత్వంలో పటిష్ట బందోబస్తు.

జోగుపేట నక్షత్ర స్ఫూర్తి అకాడమి ఫౌండర్ గీత యజశ్రీ ఆధ్వర్యంలో చిన్నారులు చేపట్టిన నూత ప్రదర్శనలు బాగా ఆకట్టుకున్నాయి. సంజన అనే చిన్నారి చేసిన ప్రదర్శనకు పలువురు అభినందించారు. తాను దాచుకున్న డబ్బులు రూ.11,111లను ఉత్సవాలకు విరాళంగా అందిం చడంతో నిర్వాహకులు ఆమెను జ్ఞాపిక, శాలువాతో సత్కరి ంచారు. గ్రూప్ నృత్యం, శివుడి వేషధారణ బాగా ఆకట్టుకు న్నాయి. సంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డాకూరి శంకర్, సభ్యులు పి.శివశేఖర్,ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, చింతల సురేష్, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, నాగరాజు, చందర్, దుర్గేష్, భవాని నగరత్నం గౌడ్, నాగభూషణం, వెంకటేశం, నర్రా నాగేష్, బ్రహ్మయ్య, వెంకటేశం, సందీప్‌గౌడ్, శ్యామ్, శ్రీనివాస్, శ్రీధర్, రాజశేఖర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు వేస్తే వ్యర్థమే..



నవతెలంగాణ-ఝరాసంగం

గడిచిన పదేండ్లలో ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు, దేశ ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు ఇస్తామని గ్యారెంటీ ఇచ్చి మరిచారని.. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలలో గెలిచేందుకు గ్యారంటీలు అంటూ మోడీ అబద్ధాలు మాట్లాడుతున్నారని.. కాబట్టి బీజేపీకి ఓటు వేస్తే వ్యర్థమే అని జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని చిలేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల జాయినింగ్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. ప్రజలు మోడీ గ్యారెంటీలను నమ్మడానికి సిద్ధంగా లేరని మొదటి రెండు గ్యారెంటీలని అమలు చేయకుండా మళ్లీ గ్యారెంటీ ల పేరుతో ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. బీజేపీ బి.బి పాటిల్‌కు ఓటు వేస్తే అది వ్యర్థమేనన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు ఓటు వేస్తేనే సాధ్యమన్నారు. కేంద్రంలో రాబోయేది రాహుల్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నుంచి చిలేపల్లి, చిలేపల్లి తండ, ఎల్గోయి, సిద్ధపూర్ గ్రామాల నాయకులు, కార్యకర్తలను కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు రాచయ్య స్వామి కాంగ్రెస్ పార్టీలో కలిశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్‌డీసీ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, టీఎస్ ఐడీసీ మాజీ చైరెన్ తన్వీర్, నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు శంకర్ పాటిల్, నాయకులు సలీమ్, హఫీజ్, నరేష్, శివాజీ, గుండప్ప,సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

రత్నపూరీ పాలిటెక్నిక్ కళాశాలలో దరఖాస్తులు ప్రారంభం



నవతెలంగాణ-హత్నూర

ప్రభుత్వ ప్రయివేటు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ప్రారంభం కానున్నాయని రత్నపురి విద్యాసంస్థల పరిపాలన అధికారి ఏ.రఘు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి పూర్తి చేసిన ప్రైవేటు, ప్రభుత్వ విద్యార్థులకు.. రత్నపురి కళాశాలలో పాలిటెక్నిక్ ప్రవేశానికి ఈనెల 25 నుంచి ప్రవేశాలు ప్రారంభం కానున్నాయన్నారు. కాబట్టి ఆన్లైన్ ద్వారా రుసుము చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. టీఎస్ పోలిసెట్ సైట్ నుంచి దరఖాస్తు చేసిన విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

యువకుడు దారుణ హత్య

లొంగిపోయిన ఓ నిందితుడు

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్రంలో ఘటన

నవతెలంగాణ-కోహీర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ యువకుడిని దారుణంగా హత్య చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అన్వర్ అలీ అనే వ్యక్తి కొంతకాలంగా హైదరాబాదులోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తు న్నాడు. అయితే పాత నేరస్తులైన కొందరు ఆటో డ్రైవర్లు అతన్ని కోహి ర్‌కు తీసుకువచ్చి.. హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఈ హత్య కేసులో ఓ నిందితుడు లొంగిపోయాడని పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ
మెదక్
బుధవారం | 24 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఓటు హక్కుపై కళాకారులచే అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మంగళవారం సాంస్కృతిక సారథి కళాకారులచే మాట పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొంది ఉండాలని ఓటర్ నమోదులో పేర్లు తప్పులు ఉంటే సరి చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఎలా సిద్దులు టీం లీడర్, బిట్ల ఎల్లయ్య, శివొల్ల కృష్ణ, టేక్మాల్ విజయలక్ష్మి, జింక దేవదాస్, కారంగుల మాధవి, సందుల శేఖర్, తుమ్మల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామిని దర్శించుకున్న నీలం మధు



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలో ఉన్న ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రమైన బగలాముఖి దేవాలయంలో బగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మెదక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, నాయకులు సువాసిని రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సుదర్శన్ గౌడ్, మల్లేశం, వెంకట్రాంరెడ్డి, లలిత కమలా ఫుల్ సింగ్, తదితరులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు

నవతెలంగాణ-మనోహరాబాద్

పదేళ్ల దేశాన్ని పాలిస్తున్న కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని కార్మిక లోకమంతా ఏకమై పార్లమెంట్ ఎన్నికలో ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు పిలుపునిచ్చారు. మంగళవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి అధ్యక్షతన "పార్లమెంటు ఎన్నికలు- కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు రాములు మాట్లాడుతూ కార్మిక వర్గంపై బీజేపీ 10 సంవత్సరాలుగా యుద్ధం చేస్తుందన్నారు. ఎన్నికల్లో వామపక్ష, లౌకిక శక్తులను బలపరచాలని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కనీస వేతనం రూ.26000 చెల్లిస్తే తప్ప సగటు కార్మికుడు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఫ్లోర్ లెవెల్ మినిమం వెజ్ రోజుకు రూ.178 కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం దారుణమన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చిందన్నారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతారని తెలిపారు. సమ్మె హక్కుగా రాయబడిందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలుగా మార్చారన్నారు. కోట్లాది మంది అసంఘటిత రంగ కార్మికులకు వర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు రూ. 10 వేలు పెంచాలంటే బీజేపీ ప్రభుత్వానికి మన సొప్పడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దరించడానికి అంగీకరించడం లేదన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదన్నారు. 2017 లో మోడీ పార్లమెంట్ సాక్షిగా కనీస మద్దతు ధరల హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. పెట్రోల్ , డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రశ్నించే వారిపై ఉపా లాంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తుందన్నారు . ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని కార్మిక వర్గం చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.మల్లేశం, యాదగిరి, బాలేష్, ఇంద్రేష్ వినయకుమార్, నవీన్, శంకర్, వెంకటేష్, స్వామి, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ



నవతెలంగాణ-వెల్దుర్తి

అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు నరేందర్ సుధాకర్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడారు తడిసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా ప్రభుత్వ కొనుగోలు చేయాలన్నారు. తడిసిన ధాన్యానికి తరుగు పేరిట కిలోలకొద్దీ కట్ చేస్తే రైతుల పక్షాన నిలబడి నిరసన వ్యక్తం చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టాపర్స్, సుతిలి, టెంటు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సిబ్బంది రైస్ మిల్లలతో కుమ్మక్కై ఎక్కువ కాంటా వేయడం జరుగుతుందని, అలాంటివి వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లుల యజమానులు లారీలను వెనుక్కు పంపించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను నష్టాలకు గురి చేస్తే సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి





నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్, కల్వకుంట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉంటూ తమ ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు వాతావరణ శాఖ అంచనా ప్రకారం రాబోవు రెండు మూడు రోజుల్లో వర్షాలున్న నేపథ్యంలో రైతులు వరి ధాన్యాన్ని ఆరబోసిన తర్వాత కుప్పగా పోసి వర్షానికి తడవకుండా టార్పాలిన్లను కప్పి సంరక్షించుకోవాలన్నారు. ఈ విధంగా చేసినట్లయితే వరిధాన్యం నాణ్యత దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీఈఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ, టెక్నికల్ వ్యవసాయ అధికారి సతీష్, వ్యవసాయ విస్తీర్ణాధికారిని కావేరి, ప్రాథమిక సహకార సంఘం సీఈఓలు శోభారాణి, గోపాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు సస్పెండ్

నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరిని సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మంగళవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్, షేక్ అలీలు కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందున వారిద్దరిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి వారికి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.

తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



- ఎంపీపీ శేరి నారాయణరెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

ఎండాకాలంలో గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, మన ఊరు మనబడి పథకం కింద గ్రామాలలో పాఠశాలలో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి, మండల పశువైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్, ఇన్చార్జి ఎపిఓ లక్ష్మణ్, వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, ఎంపీటీసీలు మంగ్యా నాయక్, అర్చన శ్రీనివాస్, జ్యోతి ప్రవీణ్, రాజయ్య, స్వప్న దుర్గారావు, ఆయా శాఖ అధికారులు, పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి మహోత్సవం

- సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మనోహరాబాద్

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఉదయం నుంచే దేవాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ, 6.30 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యహవాచనం, ఋత్విగ్వరణ, 7.30 గంటలకు సర్వదేవతల ఆవాహనము, ఆరాధనము నిర్వహించారు. అనంతరం వీరహనుమాన్ స్వామి విరాట్ మూర్తికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శతఘటాభిషేకం, చతుర్ధశ, మన్యసూక్త మహాభిషేకం, విషేశ అలంకారం, లక్షపత్ర పూజ, 8 గంటలకు అగ్ని ప్రతిష్ట, చతుర్ధశ వారమన్యుసూక్త హవనమ్, మూల మంత్ర హవనమ్, రుద్ర హవనమ్ నిర్వహించారు. 11 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు ప్రారంభం కాగా, 12 గంటలకు పూర్ణాహుతి, నిరాజన మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సామూహిక సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. ఉదయం నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగింది. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని శేరిపల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పురోహితులు రవి శర్మ ఉదయం స్వామివారికి పంచామృతాలతో



అభిషేకాలు, సింధూర పూజ, ఆకు పూజ, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూజారి రవిశర్మ ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్, జంగం స్వామి, అరుణ్ యాదవ్, నవీన్‌లు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హనుమంతుని కృపా కటాక్షాలు గ్రామ ప్రజలందరిపైన ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మంగలి వెంకటేశం అరుణ్ యాదవ్, నవీన్ కుమార్, రాజశేఖర్, రమేష్ యాదవ్, నాగరాజు సిద్ధి రాములు, హరీష్ గౌడ్, మధు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.





పేటలోని రామాలయం నుంచి యువకులు పట్టణ పురవీధుల గుండా జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిరుమలాపురం హనుమాన్ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేయగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, ఆలయ కమిటీ బాధ్యులు బాధ్యులు మురళి పంతులు, కందుకూరి రవీందర్ రాగం సిద్దేశ్వర్ రాజశేఖర్ రెడ్డి, మల్లేశం శివశంకర్ సీతారామారావు దేశ్పాండే సంతోష్ కుమార్ శైలేష్ అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యం

- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలో బీజేపీ కార్యాలయంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశ నిర్వహించారు. అనంతరం. టింకటి మాజీ సర్పంచ్ సుధాకర్, ఆయా గ్రామాలకు చెందిన 100 మందికి పైగా యువకులు మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు కేంద్రంలో మూడోసారి ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి అనుకూల వాతావరణం నెలకొని ఉందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400కు పైగా పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ సురేష్, మల్కాపురం దానం పల్లి గ్రామాలకు



చెందిన నారాయణ సాయిలు వెంకటేశం పలువురు యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విట్టల్ , మాజీ సర్పంచులు నాయకులు సుభాష్ సూర్య ప్రకాష్ అశోక్, శ్రావణ్ కుమార్, గంగారెడ్డి, అనిల్, కృష్ణ, సురేందర్ రెడ్డి, గంగారం ఆయా గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

సమిష్టిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తను ఉద్దేశించి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి తలారి మల్లేష్ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాట్లాడారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ వేసిన అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ ఉమ్మడి మాసాయిపేట్ మండలం రామంతపూర్ గ్రామం ఈశాన్యం దిక్కుగా ఉంటుంది కావున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి మండలాల్లో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలతో పాటు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని నీలం మధు బైక్, కారు ర్యాలీలను విజయవంతం చేయడానికి తరలి రావాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పరిపాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఎక్కడైనా కాంగ్రెస్ లో విభేదాలు ఉంటే పక్కన పెట్టి పార్టీ పటిష్టానికి ఎంపీ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి పోతిరెడ్డి తలారి అన్వేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- రైతులకు ఏకకాలంలో రుణమాఫి చేయాలి
- జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-మనోహరాబాద్

ఆరు గ్యారెంటీలంటూ మోసపూరిత హామీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని మెదక్ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటుతున్నా ఇప్పటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వంద రోజులు దాటుతున్నా ఇప్పటి వరకు హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్



అధినేత కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులే ఇంకా ఉన్నాయని ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు రైతు బంధు, రైతు భీమా, ఇంటింటికి మిషన్ భగీరథ త్రాగునీరు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకు వచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. వచ్చే పార్ల మెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి ఎంపీటీసి కత్తుల స్వర్ణ లత వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, నక్క నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన ఆంగ్ల భాషా సాహిత్యంపై షేక్స్పియర్ ప్రభావం



నవతెలంగాణ-మెదక్ టౌన్ : ఐక్యరాజ్యసమితి ఆంగ్ల భాషా దినోత్సవాన్ని మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్లభాష సాహిత్యానికి విశేషమైన ఖ్యాతిని సంపాదించి పెట్టిన విలియం షేక్స్పియర్ సేవలను కొనియాడారు. ఆంగ్ల శాఖధిపతి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రాచీన ఆంగ్ల భాషా సాహిత్యంపై విలియం షేక్స్పియర్ యొక్క ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, నాగరాజు, రవీందర్, డాక్టర్ తిరుమల్ రెడ్డి, డాక్టర్ రమణ, పశుపతి శర్మ పాల్గొన్నారు.

భార్యను కాపురానికి పంపడం లేదని అత్తను చంపిన అల్లుడు

- తూప్రాన్ సిఐ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరణ
- క్లూస్ టీం పరిశీలన
- పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన నిందితుడు

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో శెట్టిపల్లి కలాం గ్రామానికి చెందిన సూది కంసమ్మ(58) బిడ్డను కాపురానికి పంపడం లేదని అల్లుడు దశరథ్ సోమవారం రాత్రి శెట్టిపల్లి కలాం గ్రామంలో సూది కంసమ్మను గొడ్డలితో నరికి చంపినట్లు ఎస్సై నవత గౌడ్ మంగళవారం తెలిపారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ కృష్ణ, క్లూస్ టీం, ఎస్సై నవత గౌడ్‌తో కలిసి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించడంలో నిమగ్నమయ్యారు. సూది కంసమ్మకు ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. చిన్న కూతురు యశోదను గత 13 సంవత్సరాల క్రితం మెదక్ పట్టణం నవపేట్ గ్రామానికి చెందిన దశరథ్‌కు ఇచ్చి వివాహం చేశారు. గత కొన్ని రోజుల నుంచి భార్య కాపురానికి రావడంలేదని శెట్టిపల్లి గ్రామానికి వచ్చి పలుమార్లు చెప్పిన



పట్టించుకోవడంలేదు. దీనికి కారణం అత్త కంసమ్మనేనని దశరథ్ కోపాన్ని పెంచుకున్నాడు. యశోద అంసాన్పల్లిలో ఉన్న అన్న వద్ద ఉందన్నారు. సోమవారం రాత్రి సూది కంసమ్మ చెల్లెలు బాలమణితో కలిసి నిద్రిస్తుండగా రాత్రి హఠాత్తుగా దశరథ్ వచ్చి అక్కడే ఉన్న గొడ్డలితో సూది కంసమ్మను నరికి చంపాడు. కంసమ్మ చెల్లెలు బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నవత గౌడ్ కేసు నమోదు చేసుకొని, శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రావి ఆకు, సబ్బుపై హనుప్రతిమను చిత్రించిన బ్రహ్మాచారి



నవతెలంగాణ-మనోహరాబాద్

రావి ఆకు, సబ్బుపై హనుమాన్ చిత్రపటాన్ని చిత్రించారు చిత్రకారుడు బ్రహ్మాచారి. తూప్రాన్ మున్సిపల్‌కు చెందిన మేడోజి బ్రహ్మాచారి మనోహరాబాద్ పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా బ్రహ్మాచారి పేయింటింగ్‌పై ఉన్న ప్రావిణ్యంతో అనేక చిత్రాలను గీశారు. కాగా హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రావి ఆకుపై హనుమాన్ చిత్రపటాన్ని గీయడంతో పాటు సబ్బుపై హనుమాన్ చిత్రపటాన్ని చిత్రించి తన భక్తిని చాటుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులందరికి హనుమాన్ భగవంతుని కృపాకటాక్షాలు ఉండాలని ఆయన కోరుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
బుధవారం | 24 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-మద్దూరు

సీపీఐ (ఎం) పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని. కోరుతూ మద్దూరు మండలంలోని సలాకపూర్, మర్మ ముల, గ్రామాల్లో సిపిఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంటు పంపాలన్నారు. మతోన్మాద అవకాశ రాజకీయ వాదులను ఓడించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, మండల కమిటీ సభ్యులు ఎండి షఫీ, నాయకులు గూడ బాల్ రెడ్డి, దయ్యాల కనకయ్య, మల్లయ్య, శంకర్, రాజయ్య బిక్షపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాంచార్ పల్లి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా అందజేశారు. అలాగే ఎక్స్ లెన్సీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు సెలవుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతిరోజు ఇంటి వద్ద విద్యా ప్రణాళికలో భాగంగా రాయడం చదవడం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ రవి, మల్లికార్జున రెడ్డి స్రవంతి దేవరాజు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ పరిశోధనలో రాష్ట్ర స్థాయికి రవివర్మ ఎంపిక



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న డి.రవివర్మ సైన్స్ పరిశోధనలో రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. మండల కేంద్రంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ బోధనలో సృజనాత్మకత, ఆవిష్కరణలు అనే అంశంపై రాష్ట్ర విద్యాశాఖ సైన్స్ అంశాలపై నివేదికలు రాసేందుకు ఎంపికైనట్లు తెలిపారు. నిత్య జీవనంలో చెసే ప్రతి పనిని సైన్స్‌కు అన్వయము చేస్తే మంచి ఆవిష్కరణలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేహమే ఒక ప్రయోగశాలగా భావించి మన శరీర వ్యవస్థల ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థికి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపిక కావడం మరింత ఉత్సాహం నింపిందన్నారు. మండల విద్యాధికారిని, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉపాధ్యాయుడు రవివర్మకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా అధికారులు



నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలను పరిశీలించామని తెలిపారు. విద్యార్థుల విద్యాపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాల, బాలికల ఉన్నత పాఠశాల జగదేవపూర్, ఆదర్శ పాఠశాల జగదేవపూర్, ప్రాథమిక పాఠశాల జగదేవపూర్, కస్తూరిబా బాలికల ఉన్నత పఠశాలలను సందర్శించడం జరిగిందన్నారు. ఆయన వెంట జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి భాస్కర్, మండల నోడల్ అధికారి మాధవ రెడ్డి , కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సైదులు, వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి రమేశ్‌కు సాహిత్య పురస్కారం



నవతెలంగాణ -నంగునూరు

రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనంలో సాహిత్య రంగంలో సేవలు అందించిన ందుకుగాను మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేష్ సాహిత్య పురస్కారం కైవసం చేసుకున్నారు. పటాన్‌చెరు మండలం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో తెలుగు అతిథి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యం, తెలంగాణ కవుల సంఘం, కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సాహిత్యంపై రవీంద్ర భారతి నిర్వహించారు. డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన విజయలక్ష్మి వెంకటేశ శతకం, పద్య పుస్తక ఆవిష్కరణలో ముఖ్య అతిథి డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు, పద్మ శ్రీ కొలకలూరి ఇనాక్, అనుముల ప్రభాకరా చారి, వెంకట నారాయణ చేతుల మీదుగా సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం, చరిత్ర, తెలుగు భాష గొప్పతనం, మన తెలుగు బాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు విజయం కోసం సైకిల్ యాత్ర

- ధర్మాజీపేట దివిటి సత్తయ్య



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలవాలని దుబ్బాక మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన దివిటీ సత్తయ్య (చికెన్ సత్తి) ముదిరాజ్ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టాడు. మంగళవారం సిద్దిపేట నుంచి నారాయణరావుపేటకు మండల కేంద్రానికి వెళుతున్న క్రమంలో 'నవ తెలంగాణ' కెమెరాకు చిక్కాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముదిరాజుల హక్కుల కోసం పోరాడుతుందని ముదిరాజు బిడ్డకు టికెట్టు కేటాయించడం చాలా సంతోషమన్నారు. నీలం మధు విజయం కోసం మెదక్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండలంలో ముదిరాజుల చైతన్య సైకిల్ యాత్ర ద్వారా ముదిరాజులను చైతన్యం చేసి ఓటు వేయాలని సైకిల్ యాత్ర చేపట్టానన్నారు. ప్రతి ఒక్కరూ నీలం మధుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎలాంటి ఆధారాలు లేని నగదు పట్టివేత



నవతెలంగాణ-వర్గల్

ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును పోలీసులు సీజ్ చేశారు. గౌరారం ఎస్సై శివ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గౌరారం శివారులోని పాములపర్తి జంక్షన్ వద్ద సోమవారం రాత్రి 10 గంటల సమయంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. రాయపోల్ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తుల వాహనాల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.2,19,100 లు లభించాయి. లభించిన నగదుకు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదును కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకంటే ఎక్కువ నగదు తీసుకెళ్తున్నప్పుడు వాటికి సంబంధించిన ఆధారాలు తప్పక ఉండాలని తెలిపారు.

10 పైసల నాణాలతో హనుమాన్ రూపం



నవతెలంగాణ-గజ్వేల్

1000 కి పైగా 10 పైసల నాణాలతో హనుమాన్ రూపాన్ని తయారు చేసినట్లు రామకోటి రామరాజు తెలిపారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు శ్రమించి ఈ రూపాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. పూజలు చేసి భక్తిని చాటుకున్నట్లు చెప్పారు. హనుమాన్ చరిత్ర రాముడు ఉన్నంతవరకు ఉంటుందన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డు

- ఎస్సీ కాలనీ సమీపంలో పేరుకుపోయిన చెత్త
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎస్సీ కాలనీవాసులు





నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు నిరుపయోగంగా మారిందని మంగళవారం ఎస్సీ కాలనీ వాసులు జిల్లా కలెక్టర్, డీపీఓలకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం డంపింగ్ యార్డు నిర్మించినప్పటికి నిరుపయోగంగా మారిందని ఫిర్యాదులో పేర్కోన్నారు. అలాగే నిర్మించిన షెడ్డులో ట్రాక్టర్లను, ఆవులను కట్టివేసేందుకు ఉపయోగిస్తున్నారన్నారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను, వ్యర్ధలను ఎస్సీ కాలనీ ఇండ్ల సమీపంలో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యర్థల దుర్వాసనతో కాలనీ వాసులు పలు రకాల అనారోగ్య సమస్యలను ఎదుర్కోంటున్నామని వినతిపత్రంలో పేర్కోన్నారు. లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డులను నిర్మించినప్పటికి వాటిని వినియోగించకుండా నిరుపయోగంగా ఉంచడంపై అంతర్యమేమిటన్నారు. దీనికిగాను సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరగా జిల్లా కలెక్టర్, డీపీవోలు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చిట్యాల అశోక్, చెప్యాల వెంకటయ్య, రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దయతో అందరూ ఆరోగ్యంగా ఉండాలి

- మాజీ మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ -నంగునూరు

అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలతో ఉంటూ అందరికీ మంచి జరగాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ నాలుగో వార్షికోత్సవానికి మంగళవారం తన్నీరు హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రేణుక ఎల్లమ్మకు నమస్కరించి తల్లి దీవెనలు పొందారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ తల్లి దయతో అందరం ఆరోగ్యంగా ఉండాలని, అలాగే అందరికీ మంచి జరగాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండి, పిల్లల భవిష్యత్తు చదువులు వెలుగొందాలని ఆయన కోరారు. అనంతరం హరీష్ రావును గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు జేపీ తండాలో శ్రీ వీరాంజనేయ స్వామి ప్రతిష్ట, రాంపూర్‌లో జరుగుతున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు, గట్ల మల్యాల గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన రేణుక ఎల్లమ్మ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్, తాజా మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, నంగునూరు సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లయ్య, ఎంపీటీసీ బెదురు తిరుపతి, నాయకులు నరోత్తం రెడ్డి, నిమ్మ శ్రీనివాసరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు బంధారం ఎల్లయ్య గౌడ్, సంఘ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కిష్టయ్య గౌడ్, సతీష్ గౌడ్, రమేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సెలవులలో పిల్లల సంరక్షణకు జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ-మర్కుక్

వేసవికాలం సెలవులలో పిల్లల సంరక్షణకు తగు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి జోసఫ్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా సంవత్సరంలో పాఠశాల చివరి పనిదినం సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్యా అధితిగా ఆయన హజరై పాఠశాల నిర్వహణ తీరు, విద్యార్థుల ప్రగతి పైన చర్చించారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలను గురించి ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ రాష్ట్ర పరిశీలక అధికారి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెలవులంటే సరదాగా, ఆనందంగా మంచి నైపుణ్యాలు నేర్చుకునే సమయమని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు ప్రతిభ చూపుటకు కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక,వివిలు చిన్నికృష్ణ, నవీన, ప్రవళిక హసీన, కనక లక్ష్మి, యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్లు బాల్ రెడ్డి, కనకయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ఓడిద్దాం..భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన మనువాదాన్ని ఒడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. మహనీయులైన పూలే,అంబేద్కర్, జగ్ జీవన్ రామ్ ల జయంతుల మహత్సోవం సందర్భంగా రాజ్యాంగ రక్షణ ప్రచారోద్యమాన్ని చేపట్టామన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను ఓటు ద్వారా తిప్పికొట్టాలన్నారు. దళిత నేత మల్లయ్య మాట్లాడుతూ గత పదెళ్ళు గా మోడి ఇచ్చిన ఏ హమిని నేరవెర్చలేదన్నారు. తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కేంద్ర పాలకులు కాలరాస్తున్నారన్నారు. బివియం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఠల్ మాట్లాడుతూ రెండు కొట్ల ఉద్యోగాలను భర్తి చెస్తామనె హమిని నిలబెట్టుకొలెదన్నారు. ఈ సమావేశంలో గంగాధర్, డిబిఎఫ్ జిల్లా కన్వీనర్ మేకల లావణ్య, నాయకులు ప్రవిణ్, సంతోష్ పాల్గొన్నారు.

బీజేపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి



నవతెలంగాణ-కోహెడ

బీజేపీ అవలంభిస్తున్న నిరంకుశ పాలనకు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు చరమగీతం పాడాలని రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జెఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రజలు పోరాటం చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గత పది సంవత్సరాలుగా మోదీ రాచరిక పాలనను కొనసాగిస్తున్నారన్నారు. కేంద్రంలో బిజేపీ గెలిస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తానంటూ కేంద్ర మంత్రులు, సీఎంలు అనడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, దళిత బహుజన నాయకులు, పాల్గొన్నారు.

కొముురవెల్లి మల్లన్న వార్షిక ఆదాయం రూ.18.74 కోట్లు



నవతెలంగాణ-కొముురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ 2023-2024 సం,, వార్షిక ఆదాయం రూ. 18,74,65,477లు వచ్చిందని ఆలయ ఈవో ఆలూరి బాలాజీ మంగళవారం వెల్లడించారు. మల్లికార్జున స్వామి వారి కళ్యాణం నిర్వహించిన అనంతరం సంక్రాంతి నుంచి ఉగాది వరకు 12 వారాల పాటు జాతర కొనసాగింది. భక్తులు హుండీలలో వేసిన కానుకలు, టెండర్లు, స్వామివారి పట్నాలు బోనాల టిక్కెట్ల ద్వారా ఆలయ ఆదాయం క్రితం సంవత్సరం కన్నా రూ.62.34 లక్షలు అధికంగా వచ్చింది. ఈ ఏడాది అత్యధికంగా బోనాలు, పట్నాలు, స్వామివారిసేవ టికెట్ల ద్వారా రూ 8,77,35,445 హుండీల ద్వారా రూ. 7,53,57,522 రాగా, గదుల అద్దెలు, అన్నదాన సత్రం, డిపాజిట్లపై వడ్డీలు ఇతర ఆదాయాల ద్వారా సమకూరిందని ఈవో తెలిపారు.

26న ఇసుక వేలంపాట

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ నెల 26న ఇసుక వేలంపాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగంతో కలిసి తహసీల్దార్ విలేకరులతో మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా రాజగోపాల్ పేట పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆ ట్రాక్టర్ల లో ఉన్న ఇసుకను తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో డంప్ చేయించామని తెలిపారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆ ఇసుక వేలంపాట ఈ నెల 26న ఉదయం తహసీల్దార్ కార్యాలయంలో ఉంటుందని పేర్కొన్నారు. వేలం పాట దక్కించుకున్న వారు మొదట యాభై శాతం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలం పాటలో ఎక్కువ మొత్తంలో పాల్గొనాలని కోరారు.

నీలం మధు విజయానికి కృషి చేయాలి

- కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముధిరాజ్‌కు మద్దతుగా జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు జిల్లా ఒబిసి సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ తెలిపారు. మంగళవారం సిద్దిపేట డీసీసీ కార్యాలయంలో జిల్లా ఒబిసి సెల్ కార్యవర్గ సమావేశం డాక్టర్ సూర్య వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశమన్నారు. మెదక్ పార్లమెంట్ నుంచి బీసీ అభ్యర్థికి టికెట్ ఇచ్చి చాలా కాలం అయిందని, బీసీ బిడ్డకు పార్లమెంటు టిక్కెట్టు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నీలం మధుకు లక్ష మెజారిటీ వచ్చేలా ఎన్ఎస్‌యూ ఐ, యూత్ కాంగ్రెస్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, మాజీ టౌన్ అధ్యక్షులు చొప్పదండి చంద్రశేకర్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్, దిలీప్, మోతే కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గరిపల్లి వెంకటి, బంకా చిరంజీవి, మిద్దె ప్రసాద్, వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్రాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా గ్రామాల్లో ముదిరాజులు ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేద్దామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని ముదిరాజ్ సంఘ బాధ్యులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజులు వెంకటరామిరెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. బిజెపి , కాంగ్రెస్ అభ్యర్థుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని , విడిపోతే నష్టపోతామని, గోస పడతామని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులలో చేపలు పట్టే హక్కులు కల్పించడంతోపాటు ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోకాపేటలో విలువైన 5 ఎకరాల భూమి, రూ 5 కోట్లు కేటాయించిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. గతంలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా వినియోగించుకొని అనంతరం పట్టించుకోకపోగా , అందుకు భిన్నంగా కేసీఆర్ సాహసోపేత నిర్ణయాలతో అట్టడుగున నిలిచిన ముదిరాజుల అభ్యున్నతికి పెద్దపీట వేసి ఆర్థికంగా ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు నర్సింలు ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ, హరిబాబు, పడిగే రాజు, నరేష్, జీర రాజు, రమేష్ ముదిరాజ్, నాగరాజు, సత్యం, భాస్కర్, చందు, రవి, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రావిచెట్టు హనుమాన్‌కు హరీశ్‌రావు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సిద్దిపేట

హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే హరీశ్ రావు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ హనుమాన్ విజయోత్సవం సందర్భంగా శ్రీ రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో హనుమాన్ మాల దారణ స్వాముల బిక్షా కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే స్వాములతో బిక్ష చేశారు.

హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులోని హనుమాన్ దేవాలయం పైకప్పు శిథిలావస్థకు చేరుకున్న విషయము విధితమే. ఆలయ పునర్నిర్మాణం కోసం ఈ నెల 21న గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్ద మనుషుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణం కోసం కమిటీని ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న నంగునూరు చెందిన మంగు హరిహరరావు (న్యాయవాది), ఫణిరాజు (ఎండి) గొప్ప మనసుతో తన వంతు సహకారం అందిస్తానని ఇద్దరు అన్నదమ్ములు ముందుకు వచ్చారు. మంగళవారం వారిద్దరూ, గ్రామ పురోహితులు సాయినాథ్ శర్మ, గ్రామ పెద్దలతో కలిసి ఆలయాన్ని సందర్శించి నిర్మాణంపై గ్రామస్తులతో కలిసి చర్చించారు. నూతనంగా నిర్మించనున్న పిల్లర్స్, పైకప్పు నిర్మాణానికి పూర్తిగా బాధ్యత తీసుకుంటామని అందరి సమక్షంలో తెలియజేశారు. అదేవిధంగా ఆలయ నిర్మాణానికి కావలసిన ఆర్కిటెక్చర్ మోడల్‌ను అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆలయ నిర్మాణానికి అండగా నిలుస్తున్న అన్నదమ్ములకు గ్రామస్తుల తరపున కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ హయాంలోనే ఉత్తమ పరిపాలన



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఉత్తమ పరిపాలన చేశారని ములుగు డివిజను అత్మ కమిటి మాజీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు అవుతున్నాయో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మెజారిటీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. అందరూ కలిసి కాంగ్రెస్, బీజేపీ పార్టీని ఓడగొట్టి బంపర్ మెజార్టీతో గులాబీ జెండా ఎగిరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అమలు కానీ ఆరు గ్యారంటీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. మహిళలలకు రూ.2500, యువతులకు స్కూటీ ఇస్తామని మోసం చేసిందన్నారు. రైతుబంధుకు రాంరాం పలికారని తెలిపారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవి కల్యాణం



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో ఈ నెల 21 నుంచి 24 తేదీ వరకు రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అమ్మవారి కల్యాణ మహోత్సవానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులందరు సుభిక్షముగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు, శివరాములు గౌడ్, రమేష్ గౌడ్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని తిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గడ్డం అనిత నాగరాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్యాపక బృందం మల్లేశం, అనిల్ కుమార్‌లు శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విద్యా కమిటీ చైర్మన్ పదవికి నూటికి నూరు శాతం పాఠశాలకు సేవలను అందించినందుకు పాఠశాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్నారు. నాలుగు సంవత్సరాల పాటు తమ అమూల్య సమయాన్ని పాఠశాలకు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ సభ్యులు వారు అమూల్యమైన సలహాలు సూచనలు ప్రతి పాఠశాలకు ఎంతగానో అవసరం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ -అక్కన్నపేట

అక్కన్నపేట మండలం పంజాగుట్ట తండాలో నూతనంగా నిర్మితమైన గుడిలో మంగళవారం శివలింగ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య హాజరయ్యారు. అనంతరం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ హనుమాన్ జయంతి రోజు ఈ విగ్రహ ప్రతిష్ఠ చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమ సాహెబ్ నాయక్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజు నాయక్, గ్రామ ఉపసర్పంచ్ కవిత, తిరుపతి నాయక్, అడ్వకేట్ జూమ్లా నాయక్, సొసైటీ డైరెక్టర్ బండి కుమార్, శ్రీనివాస్, లక్ష్మి సక్రనాయక్, రామ్ సింగ్, తిరుపతి నాయక్, సారయ్య నాయక్, ఆశలు నాయక్ సోమా నాయక్, నారాయణ, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి సహా పలువురు నేతలు కాంగ్రెస్ లో చేరిక



నవ తెలంగాణ - కొండపాక

గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలానికి చెందిన పలువురు నాయకులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మంగళ వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తోపాటు పలువురు తాజా మాజీ సర్పంచులు నాయకులు హైదరాబాదులోని సీఎం ఇంటి వద్ద డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కొండపాక సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షురాలు చిట్టి మాధురి , దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ మహాదేవ్, కొనాయి పల్లి తాజా మాజీ సర్పంచ్ రుషినీల మల్లేశం, పి ఏ సి ఎస్ డైరెక్టర్ సురేందర్ మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు..

ఓపెన్ స్కూల్ సెంటర్ల వద్ద 144 సెక్షన్



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్

జిల్లాలోని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు సిద్దిపేట సీపీ. డాక్టర్. బి. అనురాధ తెలిపారు. 25వ తేదీ నుండి పరీక్షలు ప్రారంభం కానుండగా, జిల్లాలో వున్న 09 కేంద్రాల వద్ద 2వ తేదీ వరకు సెక్షన్ అమలు లో ఉండనుందని, పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

బాలాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని విద్యా నగర్ కాలనీలో గల కార్య సిద్ధి బాలాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి బిఆర్ఎస్ నాయకుడు, కె.వి.ఆర్ ఫౌండేషన్ స్థాపకులు కల్వకుంట్ల వంశీధర్ రావు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వంశీధర్ రావు దేవాలయం సందర్శించి దేవాలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాస రవికుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్యాల బాలరాజు, బాలాంజనేయ కమిటీ అధ్యక్షులు బాల రాజేశం, ట్రెజరర్ అమృతసేనారెడ్డి, కొమ్మెర సుదర్శన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నర్సింగారావు, రామ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు



నవతెలంగాణ-చేర్యాల

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ ఓడాటి దామోదర్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేశారు. ఈ సమయంలో ఎల్లుపల్లి గ్రామానికి చెందిన పొద్దుటూరి వెంకటేష్ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న 62 వేల 50 రూపాయలను సీజ్ చేశారు. రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

ఘనంగా సంత్‌సేవాలాల్ వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని ధర్మసాగర్ పల్లి గ్రామ జూమ్‌లాల్ తండాలో బంజార కులదైవమైన ముత్యా లమ్మ సంత్ సేవాలాల్ నవమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి, డప్పు చప్పుళ్లతో, మహిళలు నెత్తిన భోనంతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని తమ మొక్కులు సమర్పించుకున్నారు. కోరిన కోర్కెలను తీర్చే ముత్యాలమ్మ వేడుకలను ప్రతియేడు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బానోతు విజయ, భద్రుస్వామిలు తెలిపారు. వర్షాలు సంమృద్ధిగా కురిసి, తమ పిల్లపాపలు సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న స్వామి, బాలు, బానోతు ప్రవీణ్, పాల్గొన్నారు.

'మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలి'



నవతెలంగాణ - కొమురవెల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల కిచ్చిన హామీలను దాటవేత ధోరణితో వ్యవహరిస్తూ మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బిజెపి మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు అన్నారు. మంగళవారం అసెంబ్లీ కో కన్వీనర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువన్న పేటకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని విమర్శించారు. కోండిగారి బాలయ్య, బచ్చలి. బాలయ్య, బచ్చలి.బిక్షపతి, బచ్చలిదనుంజయ్య, బచ్చలి కరుణాకర్, పుట్ట సత్తయ్య, పుట్ట చంద్రమౌళి, తడకపల్లి రవి, వోరుగంటి కరుణాకర్, బండారు చంద్రం, మకిలి చంద్రం ,కొమ్ము బన్ని . కొండారి శ్రవణ్, వోరుగంటి ప్రభాకర్ ,వోరుగంటి ప్రవీణ్ బిజెపి లో చేరారు.

కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఈ నెల 25న మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించే రోడ్‌షోకు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి గడ్డపై గులాబీ జెండా ఎగరాలని. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఆయన కోరారు.

వామపక్షాలు గెలిస్తేనే పార్లమెంటులో ప్రజావాణి

- ప్రజాస్వామ్య రక్షణకు సిపిఐ(ఎం)ను గెలిపించండి
- బీజేపీ కూటమిని ఓడించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు,ఎం.డి అబ్బాస్ పిలుపు



నవతెలంగాణ-చేర్యాల

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ(ఎం) అభ్యర్థి ఎం.డి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు,ఎం.డి అబ్బాస్ పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం) ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రం లోని వాసవి గార్డెన్ లో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం రాళ్ల బండి శశిధర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో చుక్క రాములు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ సిపిఐ(ఎం) అభ్యర్థి గెలిస్తేనే పార్లమెంటులో ప్రజావాణిని వినిపించడానికి అవకాశం ఉంటుందని, వామపక్షాల బలం తగ్గడం వల్ల ప్రజా సమస్యలు పక్కకు పోయి కార్పోరేట్లకు ఉపయోగపడే విధానాలు ముందుకు వస్తున్నాయని అన్నారు. వామపక్ష అభ్యర్థులు గెలిస్తే ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ విధానాలను ముందుకు తేవడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. దేశంలో రైతుల నల్లచట్టాలు,నిరుద్యోగ సమస్య ,నూతన జాతీయ విద్యావిధానం,కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లను,సిఎఎ లాంటి ప్రజా వ్యతిరేక చట్టాలు కార్పొరేట్ శక్తులకు ఉపయోగం కల్గేలా తీసుకువచ్చిన వాటికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాడిందని గుర్తుచేశారు. పార్లమెంట్ లో వామపక్ష పార్టీలు లేకపోవడం వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరిగిందో ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు. దేశంలో యూ.పి.ఎ.1 ప్రభుత్వం ఉన్నప్పుడు కమ్యూనిస్టులు పార్లమెంట్ లో ఉండటం వల్ల ప్రజా అనుకూల చట్టాలు చేయించి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పని చేశారని తెలిపారు. అందుకే దేశాన్ని కార్పోరేట్, మతోన్మాద విధానాలతో నష్టం చేస్తున్న బిజెపినీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ సిద్దిపేట, జనగామ జిల్లాల కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, మోకు కనకా రెడ్డి, రాష్ట్ర నాయకులు జగదీష్,అడివయ్య, సుధాకర్, సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాల స్వామి,రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి,గొడ్డుబర్ల భాస్కర్,సందబోయిన ఎల్లయ్య,చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో,జిల్లా కమిటీ సభ్యులు బద్దీపడిగ కష్టారెడ్డి,బండకింది అరుణ్, దాసరి ప్రశాంత్, ఆలేటి యాదగిరి,చొప్పరి రవి, అత్తిని శారద, సింగిరెడ్డి నవీన,అమ్ముల బాల్ నర్సయ్య,చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్ద శంకరంపేటలో ఈ నెల 26న చేపట్టనున్న కాంగ్రెస్ పార్టీ జనజాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే జనజాతర సభాస్థలంతో పాటు హెలిప్యాడ్ స్థల ఏర్పాట్లను వారు పరిశీలించారు. బాయికాడి పద్మయ్య ఫంక్షన్‌హాల్ పక్కన 15 ఎకరాల స్థలంలో నిర్వహించనున్న బహిరంగసభకు సుమారు 50 వేల మంది జన సమీకరణ చేయనున్నారు. మంగళవారం సాయంత్రం పెద్ద శంకరంపేటలో జహిరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలతో కలిసి మాట్లాడారు. గ్రామ గ్రామాల నుంచి కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ముఖ్యంగా అందోల్, నారాయణఖేడ్ జుక్కల్ నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో తరలించాలన్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి 50 వేల జన సమీకరణ చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్, పిసిసి సభ్యులు శ్రీనివాస్, నాయకులు వినోద్ పాటిల్ , మధు, సురేందర్ రెడ్డి రాజేందర్ గౌడ్, ఆర్యన్ సంతోష్, సత్యనారాయణ రాజు, సుభాష్ గౌడ్ జహంగీర్ తదితరులున్నారు,

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చూపుతాం

- మాజీ మంత్రి హరీశ్ రావు.



నవతెలంగాణ- గజ్వేల్

భగవంతుని కృపతో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చూపుతామని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడాలన్నారు. పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి భారీ మెజార్టీ తీసుకొచ్చేందుకు నెలరోజులపాటు అందరూ కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆయన చెప్పారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో పార్లమెంట్ స్థానానికి భారీ మెజార్టీ తీసుకొస్తామని అన్నారు. బిజెపి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమల్లో పూర్తిగా విఫలమైందని రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్క కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, జెడ్పిటిసి మల్లేశం, సిద్దిపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ కుమార్, పార్టీ నాయకులు రవీందర్, గుంటుక రాజు, నర్సింగరావు, శ్రీనివాస్, స్వామి చారి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి పెంకుటిల్లు దగ్ధం



నవ తెలంగాణ- రాయపోల్

ప్రమాదవశత్తు గ్యాస్ సిలిండర్ పేలి పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన సంఘటన రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు స్థానికుల కథనం ప్రకారం రాయపోల్ మండలంలోని మంతుర్ గ్రామంలో ఉన్న దూదేకుల అబేధబేగం ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అవడం వల్ల దట్టమైన పొగలతో మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. గమనించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. వెంటనే ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయి పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమయింది. అబేధబేగం కుమారుడు గతంలో విద్యుత్ షాక్ తో మృతి చెందగా కొద్ది రోజుల తర్వాత కోడలు కూడా మీతి చెందింది. వారికి ఒక కూతురు ఉండగా ఆ కూతురు ఆలనా పాలన అభేద బేగం చూసుకుంటుంది. ఇంట్లో ఉన్న బీరువాలో కోడలుకు సంబంధించిన 6 తులాల బంగారం, 20 తులాల వెండి, లక్ష రూపాయల నగదు, బియ్యం,నిత్యవసర సరుకులు, బట్టలు ఇంట్లో ఉన్న వస్తువులన్నీ పూర్తిగా దహనం అయ్యాయి. కనీసం వండుకోవడానికి వంట పాత్రలు, ప్రస్తుతానికి నివాసం ఉండడానికి కాసింత గూడు కూడా లేకుండా సర్వం కోల్పోయారు. గ్యాస్ సిలిండర్ అగ్ని ప్రమాదంతో మొత్తం సుమారు 12 లక్షల విలువగల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు గ్రామస్తులు బోరున విలపిస్తున్నారు. ఇలాంటి నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

వైభవంగా లక్ష్మి నరసింహ స్వామి శకటోత్సవం

రోప్ సహాయంతో పోలీసుల ప్రత్యేక బందోబస్తు

నవతెలంగాణ-బెజ్జంకి

లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం నిర్వహించిన శకటోత్సవం(గుట్ట చుట్టూ బండ్ల తిరుగుట)ఘట్టం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని అయా గ్రామాల నుండి ఎండ్ల బండ్ల,వాహనాలు అధిక సంఖ్యలో తరలిరావడంతో శకటోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీను,ఎస్ఐ క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో రోప్ సహయంతో బెజ్జంకి,చిన్నకోడూర్,రాజగోపాల్ పేట, సిద్దిపేట రూరల్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. శకటోత్సవంలో మేకల బండి ప్రత్యేక ఆకర్షణగా నిలించింది.



జాతరలో ప్రత్యేక నిఘా..

గురువారం ఉదయం నిర్వహించనున్న రథోత్సవానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతరకు భక్తులు పెద్దసంఖ్యలో హజరవ్వనున్న దృష్ట్యా పోలిసులతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

అదృశ్యం మిస్టరిని చేదించిన పోలీసులు

- హత్య కేసులో ముగ్గురు నిందితుల రిమాండ్



నవతెలంగాణ-చేగుంట

అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో మండల పరిధి మాసాయిపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిని హత్య చేశారు. ఈ ఘటన పూర్వాపరాలను రామాయంపేట సిఐ వెంకటేశం, చేగుంట ఎస్సై బాలరాజ్‌లు వెల్లడించారు. నిజామాబాద్ వాస్తవ్యుడు మోతుకూరి నాగరాజు (53) చేగుంటలోని స్టేషన్ రోడ్‌లో నివాసముంటూ మాసాయిపెట్ ప్రభుత్వ పాటశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. తన తండ్రి మోతుకూరి నాగరాజు కనిపించడం లేదని ఆయన కుమారుడు మోతుకూరి వంశీధర్ ఈ నెల 1వ తేదిన చేగుంట పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు దర్యాప్తు జరపగా, విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 22వ తేదిన వంగ సత్యనారాయణ అలియాస్ సతీష్‌ను అనుమానితునిగా భావించి అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. తన భార్యతో మోతుకూరి నాగరాజుకు అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో వంగ సత్యనారాయణ అతని బావమరిది వర్కాల మల్లేష్, అతని స్నేహితుడైన జిల్లా సునీల్ గౌడ్‌తో కలిసి మార్చి 28 వ తేదిన మోతుకూరి నాగరాజును కొట్టి చంపేశాడు. ఆ మరుసటి రోజు మోతుకూరి నాగరాజు మృతదేహాన్ని మల్లేష్, సునీల్ గౌడ్‌లు ఒక అద్దె కారులో వేసుకొని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని ప్రగతినగర్ చెరువులో పడేశారు. ప్రగతినగర్ చెరువులో వెతకగా నాగరాజు మృతదేహం బయట పడింది. నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారని రామాయంపేట సిఐ వెంకటేశం వివరించారు.

శోభాయమానంగా.. హనుమాన్ ర్యాలీ

పోలీసుల భారీ బందోబస్తు







నవతెలంగాణ-మర్కుక్

హనుమాన్ జయంతి సందర్భంగా మర్కుక్ సంకట విమోచన హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ మర్కుక్, పాములపర్తి, పాతూరు, ఇప్పగూడెం, చేబర్తి, నర్సన్నపేట, ఎర్రవల్లి, వరదరాజ్ పూర్, దామరకుంట, కాశిరెడ్డిపల్లి, కర్కపట్ల, శివారు వెంకటాపూర్, బావానందపూర్ మీదుగా సాగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటణలు చోటు చేసుకోకుండా మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సింగం సత్తయ్య, సాయిరెడ్డి రాంరెడ్డి, శంకర్ రెడ్డి, కె.ఎగొండ, తోడూపూనూరి రమేష్ ,బాపురెడ్డి,సాయిరెడ్డి, రాజేందర్ సింగ్,తడూరి మహేష్, గంధమల్ల చంద్రశేఖర్,జె.నర్సింలు, కృష్ణ, ఎ.ఎగొండ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఘనంగా హనుమాన్ శోభయాత్రను నిర్వహించారు. స్థానిక కోట మైసమ్మ దేవాలయం నుండి బసవేశ్వర విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. శోభయాత్ర విజయవంతానికి నియోజక వర్గంలోని ప్రముఖులంతా విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జెడ్పిటిసి మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, వివిధ పార్టీ నాయకులు కళ్యాణ్కర్ నర్సింగారావు, రవీందర్, రాజు, కళ్యాణ్కర్ శ్రీనివాస్, స్వామి చారి, బండారు మహేష్, మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్, రాములు, ఉప్పల మధు, రాంరెడ్డి, పేర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న గాడి పల్లి భాస్కర్

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలను గెలుపొందుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో జరిగిన హనుమాన్ శోభయాత్రలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలను గెలుపొందుతామన్నారు. మెదక్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, పార్టీ నాయకులు, రాజు, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గాడి పల్లి అనూ ఎఫ్, మామిడి కృష్ణ, హనుమాన్ భక్తులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డి



నవ తెలంగాణ- దుబ్బాక

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పీ.శ్రీనివాసరెడ్డి సూచించారు.మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జే.హరీష్‌తో కలిసి ఆయన సందర్శించారు. సరిపడా గన్ని బ్యాగులు,టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయా అని ఏఎంసీ,పీఏసీఎస్ సిబ్బందిని ఆరా తీశారు. ఇప్పటివరకు 86 మంది రైతుల నుండి 1191 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు దుబ్బాక పీఏసీఎస్ సీఈఓ ఎం.మోహన్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వివరించారు. అనంతరం అక్కడి రైతులతో మాట్లాడి వారికున్న సమస్యల్ని విన్నారు.అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు. కొనుగోలు ప్రారంభం నుండి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా 21 వేల టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి సేకరిం చడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జే.హరీష్ చెప్పారు. వారి వెంట దుబ్బాక తహసీల్దార్ నల్ల వెంకట రెడ్డి,రెవెన్యూ ఇన్ స్పెక్టర్ నరసింహారెడ్డి,ఏఎంసి సిబ్బంది గణేష్,పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు.

ఆలయాలలో మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం, మరకత లింగేశ్వర స్వామి దేవాలయలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ ప్రజలందరూ ఆయురారోగ్యాలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , చిత్తారిపద్మ, వల్లపు రాజు, ఐలేని శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బెల్ట్ షాపులపై టాస్క్‌ఫోర్స్, పోలీసుల దాడులు

నవతెలంగాణ - కొమురవెల్లి

హెూటల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న సమాచారంతో మంగళవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొమురవెల్లి పోలీసులు రైడ్ నిర్వహించి మద్యం పట్టుకున్నారు. కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కొండపోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో ఈ దాడులు చేసి మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఇండ్లల్లో, హెూటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా దుకాణాలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపినా, పేకాట ఆడినా సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల ఫోన్ నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు

నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్

ప్రభుత్వం అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపులపై రైడ్ చేసి బారీగా మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. మంగళవారం వారు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులతో కలసి నమ్మదగిన సమాచారంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి, ఎన్సాన్ పల్లిలో దాడులు చేసి బీర్లు, విస్కీ బాటిల్స్ ను స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబంధింత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.